| శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi |
| --- | --- |
| జూన్ 2018 | June 2018 |

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...


| | | | |
| --- | --- | --- | --- |
| 1. | డా॥ కే.యస్. గారి 49వ ప్రసంగం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 10 |
| 3. | శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 15 |
| 4. | శ్రీరమణ మహర్షి సుచరిత్ర | ఓబులాపురం రామప్రసాద్ | 20 |
| 5. | భగవాన్ యొక్క దైవిక లీలలు | చావలి రమాబాల | 26 |
| 6. | అవస్థాత్రయ విచారణ | డా॥ వి. రామదాస్ మూర్తి | 27 |
| 7. | The Unity of Surrender and Self-Enquiry-Part 2 | Prof. K. Swaminathan | 30 |
| 8. | Composition of Ramana Puranam | T.R. Kanakammal | 34 |
| 9. | Verses from Ramana Puranam | | 36 |
| 10. | Show me Your Beauty, Arunachala! | Dr. K. Subrahmanian | 37 |
| 11. | The Three Bodies | | 40 |
| 12. | Unmatched Concern | | 46 |
| 13. | Full Moon on Amavasya | | 47 |
| 14. | In a Tearing Hurry (Hari) | Ms. Suchitra | 50 |


శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)


**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# మనసును లోనికి తీసుకుంటే అంతా ప్రశాంతతే

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 49వ ప్రసంగం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## అందరికీ నిద్ర అవసరం

ఈ రోజుల్లో ప్రతి ఒక విషయాన్ని, అది ఆధునిక విజ్ఞాన శాస్త్ర సమ్మతం అయితేగాని నమ్మలేని స్థితికి చేరుకున్నాం. అంటే, ప్రతిదానికి ఋజువు చూపించాలి. శాస్త్ర పరిశోధనలో ఒక విషయాన్ని ఏదైన ప్రదేశంలో జరపగా లభించిన ఫలితాలు, అదే విషయంపై పరిశోధన ఇతర ప్రాంతంలో నైనా సరే, అదే ఉష్ణోగ్రత, వాయుపీడనం మొదలైన అన్ని నిర్దేశిత పరిస్థితులలో జరిపినప్పుడు పూర్వపు ఫలితాలే వస్తే, దానిని నిజమని నమ్మడం జరుగుతుంది.

ఆ విషయాన్ని కొద్దిగా పక్కకు పెడితే, భగవాన్ ''ఎక్కడైన, ఏ పరిసరాలలోనైన, జాతి, వర్ణ, వర్గ, వయోభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కొద్దిసేపైన సరే, నిద్రపోవాలని కోరుకుంటారు'' అంటారు. రోజులో పడిన శ్రమ నుండి అలసట తీర్చుకునేందుకు అది అవసరం. రాత్రి కొన్ని గంటల పాటు నిద్రపోతే విశ్రాంతి లభిస్తుంది. నిద్ర కేవలం శారీరకమైన విశ్రాంతికేనా? అలా అయితే ఎప్పుడైన కొంతసేపు పడుకుని లేస్తే సరిపోతుంది. కాని నిద్రపోకుండ పక్కమీద అటూ, ఇటూ, ఎంత సేపు దొర్లినప్పటికి,

శారీరకంగా విశ్రాంతి లభించవచ్చునేమోగాని, మానసిక విశ్రాంతి లభించదు. అందుకే ఆశించినది దొరకదు. పగటిపూటనైన ఏ కొద్దిసేపో గాఢ నిద్రపోయినప్పటికి, సుఖమనిపిస్తుంది. అప్పుడు మనసు ఆత్మలో లీనమవడమే దానికి కారణం. అదే, స్వప్నాలు వచ్చినప్పుడు కలత నిద్ర మాత్రమే మిగులుతుంది. అప్పుడు మనసు లలితంగా, విశ్లేషణకు అందని విధంగా, సాక్షికంగా మాత్రమే ఆత్మలో లీనమౌతుంది. ఆ అనుభవం ప్రత్యేకంగా సామాన్యమైనదిగా వుంటుంది. అందుకే ప్రతిరోజూ, ప్రతి ప్రాంతంలో, ప్రతి ఒక్కరికి అనుభవపూర్వకమైన ఈ విషయానికి వేరే ఋజువంటూ అవసరం లేదు.

ఇక గాఢనిద్ర నుండి మేల్కొని, కళ్ళు తెరిచిన వెంటనే, ఈ ప్రపంచం కనిపిస్తుంది. ఆ క్షణంలో ప్రపంచంతో మనసు మమేకమౌతుంది. శరీరం, మనసు, ప్రపంచం మన స్పృహలోనికి వస్తాయి. మనసూ, శరీరం మాయమైన స్థితిలో ప్రపంచం లేదు. అప్పుడు మనకు ప్రత్యేకమైన ఆనందం కలుగుతుంది. అలాగ సుఖంగా అందించే పరిస్థితిని మనం ఇతరత్రా కల్పించగలమా అని తెలుసుకోవాలని భగవాన్ అంటారు. అనడమే కాదు తమ జీవితంలో ప్రత్యక్షంగా చూపించారు. అది కూడ సాధారణ జాగృత్ పరిస్థితిలో కాదు. శరీరం అత్యంత బాధాకరమైన క్యాన్సర్ వ్యాధి పాలైనప్పుడు. వ్యాధి శరీరానికి కాని తమకు కాదన్న ధోరణిని అవలీలగా ప్రదర్శించారు.

## ఇతరుల పట్ల ప్రేమ, అనురాగాలతో మనసు నిశ్చలమౌతుంది

మనకు ఎవరిపట్లనైన బాగా ఎక్కువ ప్రీతి, అనురాగం, ప్రేమ వున్నప్పుడు, వారిపై మన శ్రద్ధ చూసినప్పుడు మనసు నిశ్చల మౌతుంది. అణుగుతుంది. అలాగే, ఏదైనా ఒక సమస్య వైపు పూర్తి శ్రద్ధ చూపినప్పుడు కూడ మనసు స్థిరంగా వుంటుంది. అంటే సమస్య యొక్క పరిష్కార దిశలో మనసును మళ్ళించ కుండ కేవలం ఆ సమస్య మీద మాత్రమే శ్రద్ధ చూపినప్పుడు అలా జరుగుతుంది. మనం అతిగా ఇష్టపడేవారు ఏది చెప్పినప్పటికి, మన అభిప్రాయాలను తెలుపకుండ ఓపికగా వింటాము. అంతే కాదు, అవతలి వ్యక్తి ఏ కారణం చేతనైన దురుసుగా ప్రవర్తించినప్పటికి, చిరాకు, కోపంగాని రాదు. వ్యక్తిగతంగా మనల్ని తక్కువ చేసినట్లు అనుకోము కూడ. ఎందుకంటే అప్పుడు అహం రంగం లోనికి రాదు. నేను, నాది, అన్న భేద, తారతమ్యాలు కనిపించవు. ఒక వింతైన అనుభవం కలుగుతుంది.

పసివాడుగా వున్న కొడుకు లేదా మనమడు ఎంతో ఉత్సుకతతో ఏమైనా చెప్పడానికి వస్తే, అది నాకు ముందే తెలుసునని అనగలమా? పూర్తి శ్రద్ధతో చెప్పేది మొత్తం వింటాం. అంతేకాదు, మనకు ఆ విషయం ఇష్టం లేకపోయినప్పటికి, సంతోషం ప్రదర్శిస్తాం, అనుభవిస్తాం. అప్పుడే కొత్త మాటలు నేర్చుకున్న చిన్న మనుమడు ఒకవేళ మనల్ని 'నీవు బుద్ధిలేని

వాడు' అన్నాడనుకోండి. మనకు కోపం రాదు కదా, సంతోషం కలుగుతుంది. ఆ విషయాన్ని ఇతరులతో చెప్పుకుంటాం కూడ. అదే, మనపై అధికారి అలా అంటే మనం బాధపడతాం. ఇతరులతో చెప్పుకోము.

అహంపూర్తిగా నశించినప్పుడు, మనకు ప్రీతిపాత్రులైన వారి అధీనంలోనికి మనసుపోయినప్పుడు ఇలాగే జరుగుతుంది. ఆ వ్యక్తి తప్ప ఇతరులు దృష్టిలోనికి రారు. అలాగే, మనసు భగవంతుని అధీనంలోనికి పోయినప్పుడు, మన ఆత్మలో లీనమైనప్పుడు మనకు జాగ్రదావస్థలో కూడ గాఢనిద్రలో వలె అదే అనుభవం కలుగుతుంది. గాఢ నిద్రావస్థలో మనం స్తబ్ధుగా వుంటాం. చురుకుగా వుండము. మెలకువగా ఉన్నప్పుడు మామూలుగా అయితే చురుకుగా వుంటాం, కాని పై పరిస్థితుల్లో చురుకుగా వున్నట్లు అనిపించదు.

జ్ఞాని ఎన్నో పనులు చేస్తుంటాడు కాని ఒకచోట కూర్చుని వున్నట్లు అనిపిస్తాడు. అయినా, మనకంటే చురుకుగా వుంటాడు. ఒక పంకా చాలా వేగంగా తిరుగుతున్నప్పుడు అది నిశ్చలంగా వున్నట్లు అనిపిస్తుంది, వుంటుంది కూడ. ఇక సాధారణ అనుభవంలో భూమి నిశ్చలంగా వున్నట్లు అనిపిస్తుంది. కదలిక తెలియదు. వేగంగా తిరుగుతున్న బొంగరం సంగతి కూడా అంతే. అదే విధంగా, మన మనసు లాంటి మనసు లేని జ్ఞాని నిశ్చలంగా వున్నట్లు అనిపించినప్పటికి, నిజం అది కాదు.

## ఉన్నట్లున్నది లేదు

జగం మిథ్య అంటారు కదా, మరి నిద్ర లేచినప్పుడు ప్రపంచం ప్రత్యక్షంగా కనిపిస్తోందే? నా ఉనికి ఉన్నా, లేకున్నా ప్రపంచం వుంది కదా? ఈ సందేహం వెలిబుచ్చినప్పుడు భగవాన్, "నీవు నిద్ర పోతున్నప్పుడు కూడ ఈ ప్రపంచం వున్నట్లు నీకు తెలుస్తుందా?" అని అడుగుతారు. మన జవాబు, "లేదు, అది నా స్పృహలో లేదు. కాని ప్రపంచం ఉనికి లేదని ఎలా చెప్పగలను?" ఈ విషయం అర్థమవడానికి భగవాన్ "నీ కలలో నిన్ను పులి తరుముకొస్తుంది. నీవు పరుగెడతావు. కాని అది కల అని నిద్ర లేచిన తరువాతనే నీకు తెలుస్తుంది. స్వప్నావస్థలో ఆ విషయాలు నిజమనే తోస్తాయి. మనం చూసేవి, అనుభవించేవి, మన మానసిక తత్వానికి సంబంధించిన మన భయాలు, అసూయలు, ఆశలు, నమ్మికతో కూడిన కోరికల ప్రతిబింబాలు.

ఆదిశంకరాచార్యులు, రమణమహర్షి వంటి జ్ఞానులు స్వప్నం మనసుకు సంబంధించినది, కాని మనసు దానిని స్వప్నం మాత్రమేనని భావింపకుండ చేస్తుందని అంటారు. ఎందుకంటే అప్పుడు మనసు యుక్తితో, లలితమైన రూపంలో వుంటుంది. మేలుకొన్న తరువాత అదే మనసు వ్యక్తి అనుభవించినదంతా కలయే అని తెలియజేస్తుంది. మనసు పూర్తిగా ఆత్మలో లీనమైనప్పుడు సృష్టిలోని విషయాలు, వివిధ తీరులు అనుభవంలోనికి రావు. మనకు దృశ్యంగా కనిపించే ఈ ప్రపంచం మాయ అంటారు శంకర భగవత్పాదులు.

'మాయ' అంటే మన తీరులో మార్పులు నిరంతరం జరుగుతుంటాయని. ఈ రోజు ఒకరిని మంచివాడుగా భావిస్తాం. కాని అతను మనం బాధపడేలా ప్రవర్తిస్తే, దానిని మనసులో పెట్టుకుంటాం. అవతలి వ్యక్తి ఆ తరువాత రోజు పశ్చాత్తాపపడుతూ, అలాగ అని వుండవలసినది కాదు, క్షమాపణ చెప్పాలి అనుకుంటాడు. ఈ లోపున ఇంకెవరో వచ్చి అతనితో నీ ప్రవర్తన తీరు సరియైనదే, మంచి పని చేశావు అంటాడు. దానితో అప్పటిదాక తప్పు చేశాను క్షమాపణ చెప్పాలనుకున్న అతను ఆ ఉద్దేశాన్ని మార్చుకుంటాడు. క్షమాపణ చెప్పడు. ఇక మొదట బాధపడిన వ్యక్తికి ఈ విషయాలు తెలియవు గనుక, తనలోపలి భావాన్ని మార్చుకోకుండ తనను నొప్పింపజేసిన వ్యక్తిపై కక్ష పెంచుకుంటాడు. అలా గతాన్ని ఆధారం చేసుకుని సంబంధాలు చెడిపోతాయి. మాయ అంటే ఇదే అని అంటారు. అహం యొక్క ప్రభావంతో సంబంధ బాంధవ్యాలు అలా ముడిపడతాయి. ఇది వ్యక్తిత్వాలకు సంబంధించిన విషయం.

వ్యక్తిత్వమన్నది జ్ఞానులకు వర్తించదు. ఎందుకంటే అక్కడ అహం అన్న ప్రశ్నలేదు. అందుకే 'ఇతరులు' అన్న ప్రసక్తి లేదు. క్షమాపణ చెప్పడం, క్షమాపణ వాంఛించడమన్నవి అసలు ఉదయించవు. రాగ, ద్వేషాలు లేని స్థితిలో, భయం, క్రోధాలకు అసలు చోటు వుండదు. మనం సరియైన మార్గంలో నడుస్తున్నామన్న దానికి సూచిక మన భయాలు, కోపం తక్కువ కావడం. రోజంతా మనం దేనిపట్లనో లేదా ఎవరి విషయంలోనో కోపం

లేదా భయాన్ని ప్రదర్శిస్తాం. భగవంతుడికి శరణాగతి చెంది ఆయన దయ వల్ల అవి తగ్గితే, మన మనసును ఆయన తన అధీనంలోనికి తీసుకుంటాడు. అప్పుడు సుఖం, లేదా దుఃఖం అనుభవించడం కాకుండ ప్రశాంతత మాత్రమే మిగులుతుంది. దీనిని గుర్తిస్తే అలాంటి అనుభవాన్ని మనం మేలుకున్నప్పుడూ అనుభవించ వచ్చు. మనసు వుంటుంది, కాని అది సాధారణానికి భిన్నంగా వుంటుంది. అలాంటి మనసుతోనే అత్యధిక సమర్థవంతంగా పనులు నిర్వహించగలం.

మహర్షి మనతోబాటు వుండకుండ, నిశ్చింతగా వుంటుందని మనల్ని వదిలిపెట్టి వెళ్ళిపోయి వుండవచ్చు. కాని మన కోసం మనతోనే వుండి, బోధిస్తూ, మాట్లాడుతూ, పరిహాసాలాడుతూ గడిపారు. అందరికీ ఆదర్శంగా జీవించి మనకు మార్గదర్శన చేయడానికే అలా చేశారు. అందులో వ్యక్తిత్వ భావన ఆవంత కూడా లేదు. శరీరంతో ఏకమవడం అన్నది లేదు. మనం వారికి శరణాగతి చెంది, వారి దయా ప్రసాదాన్ని అనుభవిస్తూ, మనసును పూర్తిగా లోనికి లీనం చేసుకుంటే, ఎల్లవేళల ప్రశాంత చిత్తులుగా జీవించవచ్చు.

* * *

**విచారణకు ధ్యానమునకు భేదమేమి?**

**మనస్సును తనయందే ఉంచుకొనుట విచారం అనబడుతుంది. తనను బ్రహ్మమని, సచ్చిదానందమని భావించుట ధ్యానమగును.**

(మూలం: నేనెవడను? భగవాన్ శ్రీరమణ మహర్షుల ద్రవిడ భాషాగ్రంథమునకు శ్రీ ప్రణవానందుల అనువాదము)

## శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

**ప్రశ్నోత్తరాలు** (ఈ ప్రశ్నలు ఆశ్రమానికి తపాలాలో వచ్చేవి. వాటికి సమాధానాలు శ్రీ సుందరేశయ్యరుగారు తయారుచేసేవారు)

1. ప్ర: 'ఉళ్ళదు నార్పదు' సంకలనం ఎప్పుడు జరిగింది? దీనికి గల కారణాలేమిటి?

జ: 'సత్య స్వరూపమును' నిర్వచించుటకు అన్నట్లుగా ఒక ప్రణాళికాబద్ధంగా యీ సంకలనం జరుగలేదు. శ్రీ భగవాన్ యీ పద్యాలకు రూపునిచ్చారు. సత్యము గురించి వివరణ యివ్వడం జరిగినప్పుడల్లా శ్రీ భగవాన్ ఆ వివరణకు ఒక పద్యరూపం యిస్తూ వచ్చారు. అలా 40 పద్యాలు పూర్తి కాగానే, వాటిని సందర్భ సహితంగా ఒక క్రమంలో అమర్చడం జరిగింది. ఆశ్చర్యమేమి టంటే, యీ మార్పులోనే ఒక క్రమం అప్రయత్నంగా ఆవిర్భవించి చదువరులకు సౌలభ్యం కలిగింది. ఈ గ్రంథాన్ని పలువురు చదవడం, ఆకళించుకోవడం, వారి వారి దృక్పథాల ననుసరించి వ్యాఖ్యానించడం జరిగింది.

2. ప్ర: 'ఉపదేశమంజరి' కూర్పు ఎప్పుడు, ఎవరి కోసం జరిగింది?

జ: ఈ పుస్తకంలో శ్రీ భగవాన్ స్వయంగా వ్రాసిన మాటలు గానీ, పలికిన మాటలు గానీ లేవు. భక్తులు శ్రీ నటనానందులు, శ్రీ భగవాన్‌తో జరిపిన సంభాషణల సారమును యీ పుస్తక రూపంలో ఇమడ్చడం జరిగింది. శ్రీ భగవాన్ ఆ రచనను, ఎంతో

జాగ్రత్తగా, ప్రతి పంక్తినీ పరిశీలించి, తన ఆమోదాన్ని తెలిపారు. అందువల్ల యీ గ్రంథాన్ని కూడా శ్రీ భగవాన్ రచనల్లో చేర్చడం జరిగింది. ఈ గ్రంథ సంకలనం కూడా 'ఉళ్ళదు నార్పదు' కూర్పు సమయంలోనే జరిగింది.

3. ప్ర : శ్రీ భగవాన్ తమ మౌనవ్రతాన్ని యెప్పుడు వీడారో తెలుపగోరుతాను. శ్రీ కావ్యకంఠులతో మంత్రమును జపిస్తూ ఆ మంత్ర మూలమును పరిశీలిస్తే అదే తపస్సని చెప్పిన సందర్భము లోనా? విశద పరచ ప్రార్థన.

జ: శ్రీ భగవాన్ మౌనాన్ని ఒక సాధనగా పాటించారన్న భావన సరియైనది కాదు. వారికి ఆత్మ సాక్షాత్కారమైనప్పటినుండీ, పూర్తిగా ఆత్మావశిష్ఠులయి పోయారు. దివ్యత్వము వారి సహజ స్థితి అయిపోయింది. మాట్లాడకూడదనే వ్రతమేమీ వారు పాటించ లేదు. మాట్లాడాల్సిన అవసరము లేక పోయింది వారికి. ఆ సమయంలో శ్రీ భగవాన్ దర్శనం కోసం వచ్చిన వారంతా, స్వామి మాట్లాడరనే ఉద్దేశ్యంతో, తాము కూడా మాట్లాడే వారు కాదు. శ్రీ భగవాన్ మౌనంగా వుండేవారు. పళని స్వామి 'కైవల్య నవనీతము' లాంటి తమిళ గ్రంథాలను చదవడానికి ఒక స్కూలు పిల్లవాడివలె కష్టపడుతూ వుంటే, కరుణామూర్తులయిన శ్రీ భగవాన్ ఆ పుస్తకాలను పళనిస్వామికి చదివి వినిపించే వారు. ఈ విశేషాలు 'ఆత్మ సాక్షాత్కారం' నాల్గవ ప్రచురణ 72-74 పేజీలలో వివరింపబడినవి.

శ్రీ కావ్యకంఠ గణపతి ముని 1907లో శ్రీ భగవాన్‌ను 'శ్రీ రమణమహర్షి' అని సంబోధించడం వారు చేసిన మహత్కార్యము.

అప్పటినుండీ శ్రీ భగవాన్ యావత్ప్రపంచంలో ఆ పేరుతోనే ప్రసిద్ధికెక్కారు.

4. ప్ర. : నేను ఈ ప్రశ్న అడగకూడదు కానీ నాకు తెలియక అడుగుతున్నాను. పూర్తిగా అంతర్ముఖులయిన శ్రీ భగవాన్, తరువాత జీవితములో, బహిర్ముఖులుగా ఎలా మారారు? ఈ ప్రశ్నను నేను తారతమ్య భావముతో అడుగుతున్నాను. ఒక సమయంలో, క్రిమి కీటకాదులు వారిని యెంతో బాధాకరంగా కుట్టి, కరిచిననూ పట్టించుకోని శ్రీ భగవాన్ తన తదుపరి జీవితంలో అన్ని విషయాలనూ బహుసూక్ష్మంగా పరిశీలిస్తూ, పుస్తకములలో ముద్రారాక్షసములను సరిదిద్దటం వంటి పనులలో నిమగ్నమవ్వడాన్ని ఎలా సమన్వయం చేయగలము? ఈ మార్పు ఎప్పుడు జరిగింది? ఏదీ పట్టించుకోని శ్రీ భగవాన్ - చివరకు తన ఆరోగ్యము గురించి గానీ, దేహ పరిస్థితి గురించి గానీ - బాహ్య వస్తువుల గురించి అంత శ్రద్ధ ఎలా చూపించ గలిగారు? ఈ విషయాన్ని వివరింపగలరు.

జ: సత్‌చిత్ ఆనంద స్వరూపులయిన శ్రీరమణుల స్థితి గురించి పూర్తి అవగాహన లేకపోవడం వల్ల యీ ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శ్రీరమణులు ఆరడుగులు పొడుగున్న కేవల దేహమా? వారు ఆ దేహములో యిమిడి వున్నారా - బయట వున్నారా - లేక లోపలా బయటా రెండు చోట్లా వున్నారా? పరమాత్ములయిన వారు పరిమితులా? వారిని తురీయ స్థితిలో వున్న మహాను భావులుగా తెలుసుకుంటే యీ ప్రశ్నలు ఉత్పన్నమవ్వవు - యీ సందిగ్ధములు రావు. యావత్ సృష్టి తనలోనే వున్నది, వుంటుంది అని వారు చెప్పలేదా? కుండను సముద్రములో బోర్లించి పెట్టి

నప్పుడు కుండ లోపలా నీరున్నది - బయటా నీరున్నది. శ్రీ భగవాన్ ఆ నీరు - కుండ కాదు. ఈ విషయాన్ని యిక్కడ ఆపివేయవచ్చు. మీకు అంతా విశదమయి వుంటుంది. శ్రీ భగవాన్ అంతర్ముఖులూ కాదు, బహిర్ముఖులూ కాదు. వారికి 'లోపల', 'బయట' అనేవి లేవు. వారున్నారు. అంతే! ఆ పవిత్ర మూర్తి నిశ్చలంగా వున్నారు. చూపరులకు, వారికి నచ్చిన విషయాలు, శ్రీ భగవాన్‌లో దర్పణ మానంగా కనిపించేవి. అంతే. వారు ప్రూఫులు దిద్దుతున్నపుడు బహిర్ముఖులుగా కనిపించేవారు. కానీ వారెప్పుడూ ఆత్మలోనే విలీనమయివుండేవారు. శాస్త్రాలన్నీ కూడా యిదే చెబుతాయి: "అంతయు ఆత్మయే! అంతయూ బ్రహ్మమే! ఇదే శాశ్వతమైన సత్యము."

5. ప్ర: 'అజాతవాదము' అన్న నేమి?

జ: జన్మరాహిత్యమును బోధించు సిద్ధాంతమే అజాత వాదము. దీని ప్రకారము ఏ జీవియూ పుట్ట లేదు - ఏ జీవియు నశించ లేదు.

6. ప్ర: మరి మన కళ్ళ ముందు జరిగేదానికి యెలా సమన్వయం లభిస్తుంది.

జ: చూసేవాడూ, చూడబడేదీ కేవలం మిథ్యా రూపాలు - స్వప్నములో వలే.

7. ప్ర: కానీ కల నిద్రతో ముడిపడి వున్నది. ఇచ్చట మనము మేలుకొనే వున్నాము కదా?

జ: నిద్ర అంటే యేమిటి? దేహ స్పర్శ మాయమగుటయే కదా! ఆ స్థితిలో వున్నపుడు కలిగే మనస్సు పోకడల వల్ల వచ్చే

ఆలోచనలు కలవరపరుస్తాయి. ఉన్నది లేనట్లుగానూ, లేనిది ఉన్నట్లు గానూ కనిపిస్తుంది. జాగ్రదవస్థలో కూడా అంతే. సత్య స్వరూపమయిన ఆత్మను చూడలేము. సత్యదూరమయిన బాహ్య ప్రపంచాన్ని చూస్తాము. అస్తిత్వము లేనిది పుట్టనూ లేదు. గిట్టనూ లేదు. నిజవస్తువు నుండీ బయటకు వచ్చి మళ్ళీ తన స్వస్థానానికి వెళ్ళిపోతుంది. ఆ సత్ స్వరూపము కనుగొనుటయే మానవుల కర్తవ్యము. అజ్ఞాన స్థితి నుండీ, జ్ఞాన స్థితికి చేరవలననే ఆరాటమే సాధనకు మూలము.

అజాతవాదము యీ కార్యసాధనకు ఎంతో ఉపకరిస్తుంది. ఉపనిషత్తులలో నిక్షిప్తమయిన మూలసూత్రములే యీ సిద్ధాంతమునకు ఆధారములు. కారిక, మాండూక్యోపనిషత్తులో యివి బాగా వివరింపబడినవి. శ్రీ ఆదిశంకరులు దీనిపై విస్తృత వ్యాఖ్యానము చేశారు. ఈ గ్రంథ మూలము సంస్కృతములో వున్నది. మైలాపూరు (మద్రాసు) రామకృష్ణ మఠము వారు దీని ఆంగ్లాను వాదమును ప్రచురించారు.

తాము విద్వాంసులమని భావించే కొందరు కుహనా పండితులు, చేరుకోవలసిన స్థాయికి చేరుకోకనే, ఉపనిషత్తులకు వివిధ వ్యాఖ్యానముల చేయుదురు. ఆశ్రమం ఉద్దేశంలో యివి కేవలం వితండవాదనలు.

అజాతవాదమును పాక్షికముగా గానీ, పూర్తిగా గానీ వివరించు గ్రంథము యోగ వాశిష్టము. ఆశ్రమ ప్రచురణలు 'త్రిపుర రహస్యము' గానీ శ్రీ లక్ష్మణ శర్మ ('హు') గారి 'మహా యోగము' గానీ యీ మూలముపై ఆధారపడి చేసిన రచనలే.

# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# మురుగనార్

శ్రీ రమణ మహర్షి యొక్క గొప్ప భక్తుడు మురుగనార్ (సి.కె. సుబ్రమణియ అయ్యర్) స్వతహాగా కవి, తమిళ పండితునిగా పేరు పొందారు. ఆయన మామగారు దండపాణి స్వామి మహర్షి రచన 'అక్షరమణమాలై' ప్రతిని ఇవ్వడంతో తిరువణ్ణామలై దర్శించాలన్న గాఢమైన కోరిక మురుగనార్‌లో ఏర్పడింది. అప్పటికే భగవాన్‌ను దర్శించుకున్న వారి ద్వారా ఆయన మహనీయతను తెలుసుకున్న తరువాత జిజ్ఞాస మరింత పెరిగింది.

ఆశ్రమంలో శ్రీరమణుల సన్నిధి చేరేసరికి మురుగనార్ పరవశులైపోయారు. నిప్పు చెంత మైనం వలె మనసు కరిగి, ఒళ్ళు గగుర్పొడిచింది. భక్తి ఉప్పెనలా పొంగింది. ఎలాగో కూడగట్టు కొని, అప్పటికే తాము వ్రాసిన పదకొండు పద్యాలను చదివి వినిపించారు. మహర్షి అనుగ్రహ దృష్టి ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. 'నేను', 'నాది' అన్న భావన అడుగంటిపోయింది. క్రమేపి, భగవాన్ యొక్క ప్రభావం తీవ్రమయ్యేసరికి, మురుగనార్‌లో జీవితం పట్ల దృక్పథం మారజొచ్చింది. అరుణాచలం ఆకర్షణ బలం కావడంతో, ఉద్యోగానికి స్వస్తిచెప్పి, తిరువణ్ణామలైలో స్థిరపడ్డారు.

'శ్రీరమణ అనుభూతి' అనే తమ రచనలో మురుగనార్ మహర్షి సామీప్యంలో ఆయన కరుణతో, తమ అనుభవ,

అనుభూతులను విశదీకరించారు. అణ్ణామలై రావడానికి ముందు తమ పరిస్థితిని చదువుకున్న మూర్ఖునిగా వర్ణిస్తూ, హృదయంలో జ్ఞానజ్యోతిని వెలిగించిన మహర్షి తన దృక్పథంలో ఎంత మార్పును తీసుకొచ్చారో తెలియజెప్పారు. భగవాన్ పాదాల చెంత తమ జీవితం గురించి వర్ణిస్తూ, దేహ సంబంధమైన అహం, తద్వారా కలిగే భ్రమ, నశించి హృదయంలో అవిచ్ఛిన్నమైన ఆత్మజ్ఞానానుభూతి కలిగిందన్నారు. నిత్యసత్యాన్ని బోధించే గురువుగారి అనుగ్రహం వల్ల సత్యం తెలియవచ్చి అహమూ, బుద్ధీ మాయమై ఆ దివ్యమౌనంలో ఏకమై పోయానన్నారు. అప్పటి దాకా ఎన్నో పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేసినప్పటికి, మహర్షి సమక్షంలోనే వాటి అంతరార్థం బోధపడిందన్నారు. తప్పుడు అవగాహనతో తమ హృదయాన్ని ఆక్రమించుకొన్న కాపట్యం గురువు అనుగ్రహ వీక్షణం వల్ల తుడిచి పెట్టుకుపోగా, మౌనం యొక్క ప్రభావంతో ఆత్మ తమను పరమానంద స్థితికి చేర్చిందన్నారు. రమణుల ప్రేమతో హృదయాన్ని క్షాళన చేయడంతో, విత్తం పట్ల, వనిత పట్ల మమకారం తొలగించ బడిందని అన్నారు.

ఆ తరువాతి రోజుల్లో శ్రీ భగవాన్ బోధనలే ఇతివృత్తంగా 1254 తమిళ పద్యాలను మురుగనార్ రచించారు. మహర్షి స్వయంగా పరిశీలించి, మార్పులు చేయడమే గాకుండ తాము వ్రాసిన 28 పద్యాలను జోడించారు. వాటినన్నింటిని సంకలనం చేసి 'గురువాచక కోవై' అన్న గ్రంథాన్ని ప్రచురించడం జరిగింది.

మరొక గ్రంథం శ్రీరమణ సన్నిధిమురైలో మురుగనార్ 1851 పద్యాల ద్వారా తాము భగవాన్ పాదాల చెంతకు వచ్చిన పరిస్థితులను తెలుపుకున్నారు. మహర్షిని దేవతలు కూడ మెచ్చుకునే అరుణాచలంలోని ఋషిగా, అచలుడు, కరుణామయుడు అయిన శుద్ధ జ్ఞాన ప్రభువుగా, నిరుపేదకు కష్టకాలంలో ఉపయోగపడే నిక్షేపంగా, మానవుల దుష్ట వాసనలను నాశనం చేయడానికి విచ్చేసిన అవతారంగా అభివర్ణించారు.

మురుగనార్‌కు భగవాన్ పట్ల గౌరవం ఎంత ఉండేదో, ప్రేమ, భక్తి కూడ అంతే ఉండేవి. భగవాన్‌కు కావలసిన ప్రతి చిన్న విషయాన్ని కూడ వెంటనే వారి ఆజ్ఞలాగ అప్పటికప్పుడు చేయడం ఆయనకు పరిపాటి. భగవాన్ సమక్షంలో ఆయన కళ్ళు తెరుచుకుని కూర్చొని ఉండేవారు, కాని అదీ భగవాన్ ధ్యానంలోనే. అందుకే చుట్టూ జరిగే విషయాలు ఏవీ పట్టించుకునేది లేదు. హాలులో ఆయనతో ఏ పనికైన అవసరమైనప్పుడు ఇతరులు అతనిని స్పృహలోకి తేవలసి వచ్చేది. ఒకసారి హాలులోకి అప్పుడే వచ్చిన మురుగునార్ మహర్షికి దండ ప్రణామం చేస్తున్నారు. అదే సమయంలో భగవాన్ ఆయనను సాహిత్య సంబంధ విషయాన్ని గురించి అడిగారు. అలాగే నేలపైన పడుకుని వుండి, తల మాత్రం పైకెత్తి భగవాన్‌కు కావలసిన జవాబిచ్చారు. తాము చెప్పడం పూర్తయిన తరువాత గాని మురుగనార్ పైకి లేవలేదు. అప్పుడు ప్రక్కన వున్న భక్తుడు విశ్వనాథస్వామి మురుగనార్ వెళ్తున్నప్పుడు అతనితో కూడ

బయటికి వెళ్ళి, ''అదేమిటి? వింతగా ప్రవర్తించావు? భగవాన్‌కు లేచి నిలబడి నమ్రతతో జవాబు చెప్పాలి కదా? ఎందుకు అలాగే పడుకుని బల్లిలాగ తలెత్తి జవాబిచ్చావు'' అని నిలదీశారు.

అందుకు మురుగనార్, ''నిజమే, అలా పడుకుని జవాబివ్వడం తప్పే. కాని ఏమి చేయమంటారు? భగవాన్ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పాలనుకోవడం తప్ప అప్పుడు నా మనసులో ఇంకేమీ ఉండదు'' అన్నారు. భగవాన్ పట్ల మురుగనార్ యొక్క భక్తిభావాలు అంత లోతుగా పాతుకుపోయి ఉండేవి. అందుకే మురుగనార్‌ది 'బల్లి భక్తి' అని పరాచికాలాడేవారు.

సాధారణంగా, కర్మ కాండలలో మహర్షికి అంతగా నమ్మకం ఉండేది కాదు. అయినప్పటికీ, ఒకసారి మురుగనార్ తమ తల్లిగారి ఆబ్దికానికి సిద్ధమౌతున్న సమయంలో, అవసరమైతే తాము ఒక బ్రాహ్మణునిగా రావడానికి సిద్ధమన్నప్పుడు మురుగనార్ చలించి పోయారు. కాని మరుసటి సంవత్సరం మురుగనార్‌ను ఇంకా అలాంటి మమకారాలు నశించలేదా అని అడగడంతో, ఆ పనిని అప్పటి నుండి విరమించుకున్నారు. కర్మకాండలు కూడ బంధాలని మహర్షి అభిప్రాయం.

శ్రీరమణుల జీవితం, బోధ, ఏ విధంగా భావితరాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయో, రమణుల పట్ల మురగనార్‌కు గల భక్తిభావం శ్రీరమణభక్త లోకానికి ఆదర్శమని చెప్పవచ్చు. భగవానుల యందు సంపూర్ణశరణాగతుడై జీవించటమే కాకుండా, వారి వద్దకు మార్గదర్శకత్వం పొందడానికి వచ్చిన వారినందరినీ

కూడా ''మనందరికీ భగవాన్ రమణులే గురువు. ఆయనే మనందరికీ మార్గదర్శకులు'' అని చెప్పి భగవాన్ వద్దకు పంపేవారు. భగవాన్ బోధ పట్ల మురుగనార్‌కు గల భక్తి, అవగాహన అసామాన్యము. అలా వారు భగవాన్‌తో ఎల్లప్పుడు ఒకటిగానే ఉన్నారు.

ఆనాటి ''ది మౌన్‌టెన్ పాత్''కు సంపాదకులుగా వ్యవహరించిన శ్రీ గణేశన్, ఒకసారి మురుగనార్‌తో ''భగవాన్ సూచించిన ఆత్మ విచారణ మార్గం నాకు ఎంతో కష్టంగా తోస్తోంది. అందుకే మొదట కొన్ని సుగమమైన మార్గాలు అభ్యసించిన తరువాత విచారమార్గాన్ని అవలంబిస్తాను'' అని అన్నారు. ఇది విన్న వెంటనే మురుగనార్, ''ఇదంతా పలాయనవాదం. శ్రీరమణుల వద్దకు వచ్చి, ఆయన బోధను అర్థం చేసుకున్న వెనువెంటనే, నీవు ఆత్మవిచారవే ప్రత్యక్ష మార్గమని తెలుసుకోవాలి. రమణుల పట్ల ఆకర్షితులైన వారు ప్రత్యక్ష మార్గానికి సిద్ధంగా వున్నారని అర్థము. రమణుల వద్దకు వచ్చే, ఇతర మార్గాల గురించి ఆలోచించడం వ్యర్థం'' అని అన్నారు. భగవాన్ బోధపట్ల మురుగనార్‌కు గల భక్తి ప్రపత్తులు అటువంటివి.

అతి నిర్మలమైన భక్తి భావంతో మనసా, వాచా, కర్మణా భగవాన్‌కు శరణాగతి చెందిన గొప్ప భక్తులు మురుగనార్.

*(మూలం: శ్రీరమణ మహర్షితో ముఖాముఖి. శ్రీరమణ జ్యోతి ఫిబ్రవరి 18, అరుణాచల రమణ - బౌండ్లెస్ ఓషన్ ఆఫ్ గ్రేస్)*

*సేకరణ: మల్లాది ఫణిమా*

# శ్రీ రమణ మహర్షి సుచరిత్ర

ఓబళాపురం రామప్రసాద్

సాధారణంగా, హిందూశాస్త్ర సంప్రదాయానుసారం, సుమారు వేయి సంవత్సరాల కొకసారి సాధు సత్పురుషులు సద్గురువులుగా ఉద్భవిస్తారు. ఈ భూతలాన్ని పునీతం చేసి, ఉన్నత ఆధ్యాత్మిక విలువలను స్థాపించి, ప్రజాసామాన్యానికి తమ సందేశాలతో, సుబోధనలతో ప్రజల జీవితాలను ప్రకాశింపజేస్తారు. ఈ జనన మరణ చక్రభ్రమణం నుంచి, జీవులను ఉజ్జీవింపజేసేందుకు, శాశ్వత ఆనంద ప్రాప్తికి మేల్కొలుపుగా, భగవదనుగ్రహం వల్ల కొందరు పుణ్యాత్ములు కాలగమనంలో కొలువుతీరి, ఆపన్నులను ఆదుకొని ఉద్ధరిస్తారు.

**జననం, బాల్యం**

ఆ పరంపరలో, తమిళనాడులో 1879 సం॥లో ఒక మహాత్ముడు అవతరించాడు. సుందరం అయ్యర్, అళగమ్మాళ్ దంపతులకు ఒక సంప్రదాయ పవిత్ర శైవ బ్రాహ్మణ కుటుంబంలో తిరుచ్చుళి గ్రామంలోని వాస్తవ్యులుగా ముగ్గురి మగ సంతానంలో రెండవ కుమారుడుగా డిసెంబర్ 30వ తేదీ పరమ శివుని నటరాజ మహోత్సవం జరిపే శుభదినాన ఆయన జన్మించాడు. ఆ శిశువుకు కాన్పు చేసిన మంత్రసాని ఒక గొప్ప జ్యోతిని ఆ శిశువులో గమనించి, తల్లితో బిడ్డ దైవాంశ సంభూతుడని చెబుతూ మెచ్చుకుంది. ''వెంకటరామన్'' అన్న పేరును పెట్టి అల్లారు ముద్దుగా పెంచసాగారు. సుందరంగారు 1892వ సం॥లో అకాల మరణానికి గురియైనారు.

వెంకట రమణుడు మాతృపెంపకంలో పూర్ణ ఆరోగ్యం, దృఢ శరీరంతో ఎదుగుతూ, మంచి స్నేహితునిగా, ఉత్తమ స్వభావ సంపదతో, మంచి తెలివి తేటలు గలవాడుగా, నిష్కపట సంభాషణా చాతుర్యంతో అందరి ఆదరాన్ని అందుకున్నాడు. కాని పాఠశాల విద్యకంటే ఆటలలో, సమీపంలోని భూమినాథేశ్వర దేవాలయ పుష్కరిణిలో, తోటి విద్యార్థులతో తరచుగా మునక లేయడం వంటి క్రియా కలాపాలపై ఎక్కువ మక్కువ చూపేవాడు. అతనికి ఎనిమిది సంవత్సరాల వయసులో ఉపనయనం జరిగింది.

పూర్వకుటుంబ గాథలో ఒక సాధు సత్పురుషునిని శ్రద్ధాసక్తులతో గౌరవంగా చూడనందున దాని ఫలితంగా వీరి కుటుంబంలో, ప్రతీ తరంలో ఒకరు సన్యాసాశ్రమం స్వీకరిస్తారని శపించారట. ఆ శాప ఫలితంగా కాబోలు వెంకటరమణుడు తన పదహారవ ఏటనే, ఒక విచిత్ర సంఘటన అనుభవ కారణంగా, గృహం వదలి, గృహస్థాశ్రమంలో అడుగుపెట్టకుండ ఒక అవధూతగా అవతరించాడు.

తండ్రి హఠాన్మరణంతో దయాళువైన మామ, వెంకట రమణుని, అతని అన్నయ్యను మధుర మీనాక్షి దేవాలయ ప్రాంతంలో ఉన్న తన ఇంటికి తీసుకువెళ్ళాడు. అక్కడ కూడ రమణుడు విద్యలో ఆసక్తిలేక, ఆటలలో, దగ్గరున్న నదులకు తన తోటి పిల్లలతో వెళ్ళి ఈతకొట్టేవాడు. తాను చేరిన పాఠశాల క్రైస్తవ విద్యాసంస్థ కావటం వల్ల, వేద శాస్త్రాలు, ఉపనిషత్తులు, సంస్కృతం మొ॥న హిందూ ధర్మ శాస్త్రాలు చదివే అవకాశం లేక

పోయింది. ఆ దిశలో ఉత్సాహం కూడ లేక బైబిల్ గ్రంథం గురించి పరిచయం చేసుకున్నాడు. ఈ వయసులోనే, వెంకటరమణుడు అప్పుడప్పుడు భావ సమాధిలో లీనమైన దృష్టాంతాలున్నాయి. 'సాబ్ జాన్' అనే మహ్మదీయ ప్రాణ స్నేహితుడు "రమణుడు బహు మత సంప్రదాయాలను గౌరవిస్తాడు" అని చెప్పేవాడు. రమణ, దైవ సృష్టిలో భేదాలు లేవనీ, ఉన్నవన్నీ మానవ కల్పితాలనీ, దేవాలయాలకూ, మసీదులకూ, చర్చ్‌లకూ తానేమీ తేడాలు చూడడం లేదనీ అనేవారు.

తిరువణ్ణామలైలో శివరూపంగా వెలసిన అరుణాచల గిరిని గూర్చి ఒక బంధువు ద్వారా విన్న రమణుడు, తన మామ గ్రంథాలయంలోని 'పెరియ పురాణం' (పెద్ద పురాణం - 63 శివభక్తుల-నాయనార్ల చరిత్ర) గ్రంథం అదే సమయంలో చదివి, చాలా ప్రభావితుడై, తాను కూడ అటువంటి భగవద్దాసుడయ్యే వరం ప్రసాదించమని భగవంతుని ప్రార్థించేవాడు.

1896 జూలై మాసం మధ్యలో, తన మామ ఇంట్లో, మహనీయ స్థితిలో ఒక శ్రేష్టమైన అపూర్వ అనుభవం వెంకట రమణునికి కలిగింది. ఆయన మాటలలోనే "నేను ఆరోగ్యంగా ఉన్నాను. అంతకు ముందెప్పుడు అనారోగ్యంతో బాధపడలేదు. కాని, ఉన్నట్టుండి, మరణ భయం నన్ను ఆవహించింది. ఈ వివరించలేని బాధ, నేనిక చావుకు దగ్గరలో ఉన్నానన్న తలంపు నన్ను కలచివేశాయి. స్నేహితులను కాని, వైద్యులను కాని సహాయం కోరకుండ, ఈ సమస్యకు పరిష్కారం నేనే, ఇప్పుడే కనుక్కోవాలనుకున్నాను."

“అంతర్ముఖుడినై ఆత్మ విశ్లేషణ చేసుకున్నాను. చనిపోతున్న దేమిటి? ఈ శరీరం. ఈ అంతిమ దృశ్యాన్ని నాటకీయంగా రూపొందించటానికి, శవాకారంలో సాగిలపడినాను; ఊపిరి బిగపట్టి, నోరు మూసుకున్నాను. ఈ దేహం పోయిందే కాని “నేను?” ఈ తోలుతిత్తి నేనా? ఇది జడం గాను, నిశ్శబ్దంగా ఉంది. నా వ్యక్తిత్వం శరీరానికి భిన్నంగా అనుభవంలోకి వస్తూంది. కాబట్టి, నేను ఒక చైతన్యాన్ని. ఈ దేహాన్ని అతిశయించగల ఆత్మ తత్వాన్ని; మరణపరిధిలో లేని ఆత్మ విభూతిని. ఇదంతా వివేక సంబంధిత వాదం కాక, సజీవ సత్యంగా గోచరమయింది. ఈ సత్యాత్మయే దేహాన్ని, అది చేసే కార్యకలాపాలను నిర్దేశిస్తూంది. మరణ భయం అప్పటికే కాక ఎప్పటికీ వదిలింది. శరీరం ఏ పని చేస్తున్నా, “నేను” ఆ చైతన్యం మీదే కేంద్రీకృతమైంది. “ఈ విధమైన ఆత్మ పరిశోధన, అంతర్ముఖ అనుభవం ఒక అరగంట కాలమే జరిగింది. ఆయనకు చదువు, బంధువులు, బాంధవ్యాల మీద వ్యామోహం పోయింది. అణకువ, మృదుత్వం, స్థితప్రజ్ఞత, ఆహార మితత్వం, ఇతరుల హితం, సహనం, దయ, ప్రేమ, మితభాషణం, ధ్యానం, మౌనం, మొదలైన సాధు సత్పురుష సుగుణాలు అభివృద్ధి చెందాయి. ప్రతిరోజు మీనాక్షి మందిరానికి పోయి, పార్వతీ పరమేశ్వరులను, నయనార్ భక్తులను ధ్యానించి, వారి అనుగ్రహాన్ని తన మీద ప్రసరించమని, తనకు ఇంకా ఎక్కువ భక్తి, ఆధ్యాత్మిక సంపదలను ప్రసాదించమని వారిని మనసారా కోరేవాడు. ఈ విధంగా ఆరు వారాలు గడిచినాయి.

## తండ్రి కోసం తనయుడు

ఈ విషయాలు గమనించిన అన్న నాగస్వామి ఆయనను విమర్శించడం మొదలుపెట్టాడు. ఇది భరించలేని స్థితికి వచ్చినపుడు రమణుడు ఓ చిన్న కాగితం మీద "నేను జగత్పిత అన్వేషణలో ఉన్నాను, దీన్ని (అంటే తన శరీరం) వెదకడానికి ప్రయత్నించవద్దు" అని సంక్షిప్త సమాచారం తెలియజేసి, అంతకు పూర్వం తాను విన్న అరుణాచలగిరిని చేరడానికి తిరువణ్ణామలై పట్టణానికి ప్రయాణం చేశాడు. పలు సంఘటనల అనంతరం తిరువణ్ణామలై చేరాడు. వెంటనే రమణుడు అక్కడి అరుణాచలేశ్వరుని దేవాలయానికి వెళ్ళి, శివుని దర్శించాడు. తన వస్త్రంతో ఒక గోచి చేసుకొని ధరించి, తలవెంట్రుకలను తీయించు కున్నాడు. ఇది శుభమన్నట్లుగా, వరుణదేవుడు వర్షధారలు కురిపించి శిరస్నానం చేయించాడు. రమణుడు మళ్ళీ మందిర ప్రవేశం చేసి, అక్కడి వేయిస్తంభాల మండపంలో పద్మాసీనుడై, ధ్యానంలో మగ్నుడైనాడు. భక్తుల, యాత్రికుల రాకపోకలతో భగ్నం కలగడం వలన, అక్కడ భూగర్భంలో ఉన్న పాతాళ లింగం దగ్గరికి పోయి ధ్యాన సాధన కొనసాగించినాడు. ఎలుకలు ఆయనను అమిత ఇబ్బందులు పెడుతూంటే, గమనించిన సజ్జనులు కొందరు రమణుని "బ్రాహ్మణస్వామి" అని ఆయన్ని పిలుస్తూ ఈ చిన్న స్వామిని సమీపాన ఉన్న వినాయక మందిరానికి తరలించారు. ఇక్కడ కూడ భక్తుల హడావిడి వల్ల చిన్నస్వామి, కాస్త దూరంలో ఉన్న "గురుమూర్తమ్"

ప్రాంతానికి వెళ్ళి అక్కడ ఒకటిన్నర సంవత్సర కాలం ఉన్నారు.

ఈయన గురించి ఆనోటా, ఈనోటా ప్రచారమై, రమణుల ఉనికి గురించి మధురలోని బంధువర్గాల చెవిలో పడింది. రమణుల సంరక్షకుడు నెల్లియప్పియర్ అయ్యర్ కొన్ని రోజులకు తిరువణ్ణామలై వచ్చి రమణులను గుర్తుపట్టి, ఇంటికి రమ్మని బ్రతిమాలాడు. కాని చిన్నస్వామి బదులీయలేదు. అయ్యర్ మధురకు పోయి విషయం వాళ్ళ అమ్మ అళగమ్మతో చెబితే, ఆమె పెద్దకొడుకు నాగస్వామిని వెంటబెట్టుకొని రమణుని తిరువణ్ణామలైలో చూచి ఇంటికి తిరిగిరమ్మని కన్నీళ్ళ పర్యంతమై బహువిధాల బతిమాలింది. చిన్నస్వామి ఓ చిన్న కాగితంలో "జీవుల ప్రారబ్ధ కర్మానుసారం వారి పరిధులను పరమాత్మ నియమిస్తాడు. ఏది జరగాలో (ఆయన సంకల్ప బలంతో) అది జరుగుతుంది. ఇది తథ్యము. కావున, మౌనంగా ఉండటమే ఉత్తమం" అన్న వాక్యాలు వ్రాసి తల్లిని సమాధానపరుస్తాడు. అళగమ్మాళ్ మాతృ హృదయం నిరాశా నిస్పృహలతో మధురకు వెళ్ళిపోతుంది. *(సశేషం)*

* * *

**విషయవాసనలు (తలపులు) లెక్కకు మీఱి సముద్రములోని అలలవలె కనవచ్చుచున్నవి. అవి ఎప్పుడు వీగిపోవును?**

**చిరకాలంగా వచ్చే విషయవాసనలు (కోరికలు) సముద్ర తరంగాల వలె అనంతంగా ఉన్నప్పటికి, స్వరూప ధ్యానము చేయగా అవి అన్నీ నశిస్తాయి.**

# భగవాన్ రమణుల దైవిక లీలలు

- చావలి రమాబాల

## తండ్రి, తనయులిద్దరూ ఒకరే

ఒకసారి కీరపాటి అనే భక్తురాలి ఇంట్లోకి దొంగ జొరబడ్డాడు. పాటి "ఎవరది?" అని అడిగేసరికి ఆ దొంగ ఆవిడ మెడ పట్టుకుని గొంతునొక్కి పక్కకు తోసేశాడు. వెంటనే వృద్ధురాలు "అరుణాచలా! దొంగ, రక్షించు" అని గట్టిగా అరిచారు.

ఆ సమయంలో భగవాన్ స్కందాశ్రమంలో వున్నారు. ఆయన లేచి పరిగెడుతూ "వస్తున్నాను" అని గట్టిగా సమాధానమిచ్చి బయలుదేరారు. అసలు విషయం ఏమిటంటే భగవాన్ తప్ప ఎవరూ ఆమె అరుపు వినలేదు. విరూపాక్ష గుహ, మామిడి చెట్టు గుహ, జడస్వామి గుహ ఇవన్ని కొండపాదమునకు దగ్గరే వున్నప్పటికి, అక్కడ వున్న వారెవరికి ఈ విషయము తెలియలేదు.

భగవాన్ అర్ధరాత్రి కొండ దిగి వెళ్ళుటను చూచిన పళనిస్వామి, భగవాన్ వెనుకనే పాటి ఇంటికి బయలుదేరారు. వారు అక్కడికి చేరి ఆమె ఒక్కతే ఉండటం చూచి, 'ఎందుకు ఇంత సందడి చేశావు? చెడు కలకన్నావా ఏమి? ఇక్కడ ఎవరూ లేరు" అని అన్నారు.

"లేదు స్వామి, ఇది కల కాదు. దొంగ నా సామానులు ఎత్తుకుని పోవడానికి ప్రయత్నిస్తే, నేను అడ్డుకునేసరికి నన్ను తోసేశాడు. అప్పుడే నేను కాపాడమని అరవగా మేము, "నేను వస్తున్నాను" అన్న మాట విన్నాము. అది వింటూనే ఆ దొంగ పారిపోయాడు" అని చెప్పింది. *(మిగతా 29వ పేజీలో)*

# అవస్థాత్రయ విచారణ

(మౌంటెన్‌పాత్ సంపుటి 53, సంచిక-4 (అక్టోబర్-డిసెంబర్ 2016) లో జాన్ గ్రీన్స్ గారి కీవర్డ్ "అవస్థాత్రయ విచార" యొక్క స్వేచ్ఛానువాదం)

- డా॥ వి. రామదాస్ మూర్తి

"గాఢనిద్ర, స్వప్న, జాగృతావస్థలు, ఎప్పటికీ నిశ్చలంగా వుండే ఆత్మపై అగుపడే దృగ్విషయాలు మాత్రమే" అని భగవాన్ రమణ మహర్షి చెప్పారు.

'అవస్థాత్రయ విచార' అన్నది మానవ మనుగడలోని మూడు స్థితులను గురించిన విచారణ. అది ఆత్మయొక్క నిజస్వభావాన్ని తెలియబరచడానికి ఉపయోగించే ఒక ప్రాచీన ప్రక్రియ. సాధారణంగా తత్వశాస్త్రజ్ఞులు చేసినట్లు, జాగృతావస్థను గురించి మాత్రమే కాకుండ మానవ జీవితం మొత్తాన్ని విశ్లేషిస్తే, మనకు సమగ్రమైన విషయం బయట పడుతుంది. శాస్త్రాధారాలను కాకుండ అనుభవాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని సాగే వ్యక్తి మూడు ప్రత్యేక స్థితులను (జాగృతావస్థ, స్వప్నావస్థ, గాఢ నిద్రావస్థలు) అనుభవిస్తున్నట్లు గుర్తిస్తాడు. ఈ ప్రక్రియను మాండూక్యోపనిషత్, దానిపై శ్రీ గౌడపాదులు అద్భుతమైన రీతిలో వ్యాఖ్యానించిన మాండూక్య కారిక, విశదంగా తెలుపుతున్నాయి.

శరీరం-మనసుల సంక్లిష్ట సమ్మిశ్రమముల ద్వారా ఈ మూడు అవస్థలలో కూడ ఆత్మయొక్క ప్రమేయం వున్నట్లు బయటికి మాత్రమే అనిపిస్తుందని భగవాన్ రమణుల అభిప్రాయం. అవస్థా

త్రయ విచారణ మనకు ఈ ముప్పేటల అనుభవం వల్ల ఆత్మ నిజంగా ప్రభావితం కాదని తెలుపడానికి ఉద్దేశించబడింది. ఆ ప్రమేయం యాదృచ్ఛికంగా ఏర్పడినదేగాని స్వాభావికమైనది కాదు. ఈ విషయాన్ని అవగాహన చేసుకొనడమంటే, ఇంకొక నాలుగవదైన (తురీయ స్థితి) అంటే పూర్ణమైన బ్రహ్మాన్‌ను గుర్తించడమే.

నిజానికి, మనం వుండేది 'తురీయం' లేదా ఎప్పుడూ యధాతథంగా వుండే నాల్గవ స్థితి, అది మిగతా మూడు అవస్థలను గురించి ఏమీ ఎఱుగనిది. మిగతా మూడింటిని 'అవస్థలు'గా పేర్కొనడం వల్ల నాలుగవ దానిని కూడ 'తురీయావస్థ' అని అంటాము. కాని అది ఒక అవస్థ కాదు. అది ఆత్మ యథార్థంగా, స్వాభావికంగా వుండే స్థితి. దానిని ఎఱిగినప్పుడు ఈ విషయం తెలుస్తుంది. నిజానికి, ఈ నాలుగవది సాపేక్షమైనది మాత్రమే. అది తురీయాతీతం, భావనాతీతమైనది. ఆదిశంకరులు రచించిన 'మనీష పంచకం'లో ఈ మూడు స్థితులలో కూడ పరమాత్మ లేదా శుద్ధ చైతన్యం, ఆ మూడింటిలో కలిసి ప్రకాశిస్తూ వుంటుందని చెప్పారు.

మెలకువగా వున్నప్పుడు వ్యక్తి యొక్క బాహ్య వస్తు-విషయాల అవగాహన మనసులోని మార్పుల ద్వారా ఆ యా వస్తువుల చైతన్యంతో సంబంధం ఏర్పరచుకొనడం వల్ల జరుగుతుంది. స్వప్నావస్థలో మనసుకు ఈ జన్మ, పూర్వ జన్మ వాసనల ప్రభావంతో రూపొందిన విషయాల ఎఱుక కలుగుతుంది. గాఢ నిద్రావస్థలో

చైతన్యం చుఱుకుగా వుంటుంది, కాని దానితో ఇతర వస్తు-విషయాల ఎఱుకను కలిగించే మనసు అవిద్య, అజ్ఞానంలో కరిగిపోతుంది. అందుకే బాహ్యం, అంతరాలలోని వస్తు-విషయాలను గాని, అహంనుగాని చైతన్యం గుర్తించదు. మూడు స్థితుల్లోను, ఏకైక చైతన్యం వుంటుంది. అలాగ గమనిస్తున్న చైతన్యమే (సాక్షి చైతన్యమే) - ఆత్మ. ఈ సాక్షి-చైతన్యం లేకుంటే మొత్తం ప్రపంచంలోని వస్తువులు, సంఘటనల గురించి దృష్టి గోచరత్వం నశిస్తుంది. దానికి కారణం ఏమిటి? మనసు, శరీరాల సంక్లిష్ట సమ్మిశ్రమం స్వతహాగా జడమైనది, అచేతనమైనది. అందుకే చైతన్యం యొక్క సహాయం లేనిదే వాటికి అవగాహన సాధ్యం కాదు. *(సశేషం)*

*(26వ పేజీ తరువాయి)*

భగవాన్, పళనిస్వామి టార్చి వెలిగించి చుట్టూ చూస్తే వాడిన బట్టలు కట్టిన మూటలు మరియు సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. అంతకు ముందు అక్కడ దొంగ నిజంగానే వచ్చాడని వారు నమ్మారు. కీరపాటి సహాయము కొరకు "అణ్ణామలై" అని పిలువగా ఆమెకు జవాబుగా భగవాన్ సహాయ పడడానికి వచ్చారు. దీన్ని బట్టి తండ్రి, తనయులిద్దరి మధ్య భేదము లేదని స్పష్టం కావడం లేదా! కీరపాటి దేహము విడిచిన పిమ్మట ఆమెను దక్షిణామూర్తి గుడికి ఎదురుగానున్న చింతచెట్టు వద్ద సమాధి చేశారు.

# The Unity of Surrender and Self-Enquiry-Part 2

Prof. K. Swaminathan

One important aspect of Ramana's teachings, that one is already realised here and now, is widely ignored when it comes to practice, but its importance cannot be overstated. Ramana has said: "The removal of ignorance is the aim of practice and not acquisition of Realisation." (Talks, p. 322). The most fundamental piece of ignorance is that there exists an individual self who is going to do sadhana, and that by doing sadhana, this individual self will disappear or be merged in some super-being. Until this concept is eliminated on the mental level, it is not an exaggeration to say that one is wasting one's time in attempts to surrender or to enquire 'Who am I?' Correct attitude and correct understanding of this matter are of pre-eminent importance if the application of Ramana's teaching is to be successful.

Returning now to the practice of surrender, and bearing in mind the necessity of maintaining the right attitude with regard to the nonexistence of the individual self, there remains the problem of how to surrender since the mere desire to surrender invents an illusory person who is going to surrender. The key to this problem and the key to all problems connected with the practice of Ramana's teachings is to bypass the mind and move to the realm of being. One cannot truly surrender without escaping from that vast accumulation of ideas and desires we call the mind, and according to Ramana, one cannot escape or destroy the mind by any kind of mental activity. Ramana's solution is to let the mind subside to the point where it disappears, and what remains when the mind has subsided is the simple, pure being that

was always there. In a conversation in Talks, Ramana gives the following illuminating answer. He says:

" It is enough that one surrenders oneself. Surrender is to give oneself up to the original cause of one's being.. . . One's source is within oneself. Give yourself up to it. That means that you should seek the source and merge in it." (Talks, p. 175).

This is an immensely profound statement which not only sweeps away many of the myths that surround the practice of surrender, it also shows an indication that the route to the rediscovery of the Self is the same whether one chooses to label it "surrender" or "self-enquiry". If we examine this statement closely, it is possible to extract three important conclusions regarding Ramana's attitude and approach to surrender. Firstly, there is no external deity or manifestation to whom one must surrender; secondly, the source of one's being is within us; and thirdly, and most importantly, true surrender is to go back to the original cause of one's being and remain firmly and continually rooted there.

If this is translated into terms of practical advice, then surrender comes down to two words, being and stillness. In Talks Ramana says: " Your duty is to be, and not to be this or that. 'I am that I am' sums up the whole truth. The method is summed up in 'Be still'" (Talks, p. 333). The stillness and the being of which Ramana speaks co-exist with each other and reveal themselves in their full radiance whenever interest in one's thought stream dries up. Thus, for Ramana, the practice of surrender is to find within oneself this feeling of beingness and surrender oneself completely to it. On this level of surrender, practice consists of giving up wrong ideas by refusing to give them attention. Ramana's statement that "The removal of ignorance is the aim of practice

and not acquisition of Realisation" (Talks, p. 322) is extremely relevant in this connection, for it is only wrong ideas that separate us from a full awareness of our natural state. This final stage of surrender is simply a giving up of attachment to ignorance by bypassing the mental processes which cause and perpetuate it. The practice is the fruit of the conviction that there is nothing to surrender, for by denying attention to the mental processes, one is finally surrendering the erroneous idea that there is an individual self to surrender.

